News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :266 | ఖమ్మం | గురువారం, అక్టోబర్ 29, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తాగునీటి సమస్య రావొద్దు..

**అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి**
**నీటి నాణ్యతపై ఎక్కడా రాజీ పడవద్దు**
**ప్లాంట్లపై హైడ్రా మానిటరింగ్ ఉండాలి**
**ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి**
**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**
**అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ**



హైదరాబాద్ నగరంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. సంబంధిత శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో నీటి అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అదే సమయంలో తాగునీటిని పొదుపుగా వినియోగిస్తూ.. ఇతర అవసరాలకు శుద్ధి చేసిన మురుగునీటిని ఉపయోగించే విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ మిగతా 2లో..



# ప్రకృతి విపత్తును అధిగమిద్దాం



**అఖిలపక్ష సూచనల మేరకే చర్యలు**
**కరవును ఎదుర్కొనేదెలా కార్యాచరణ**
**రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తాం**
**అందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**
**ఎల్‌నినో, కరవుపై అఖిలపక్ష భేటీ**

కరవును ఎదుర్కొనేందుకు అఖిలపక్ష సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రకృతి విపత్తును అధిగమించేందుకు సానుకూల, నిర్మాణాత్మక వైఖరితో ముందుకు వెళ్లతామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఎల్‌నినో కారణంగా తెలంగాణలో నెలకొన్న కార్యాచరణపై, కరవు పరిస్థితులను ఎదుర్కొనేదెలా అనే అంశంపై అఖిలపక్ష భేటీలో చర్చించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కరవు పరిస్థితులను అధిగమించేందుకు ప్రభుత్వం సానుకూల, నిర్మాణాత్మక దృక్పథంతో ముందుకు సాగుతుందని ఉత్తమ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తం చేసిన ఆందోళనలను ప్రభుత్వం శ్రద్ధగా ఆలకించినట్లు పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర నదీజలాల అంశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను, రాష్ట్ర రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు, కరవు పరిస్థితులు, వాటివల్ల ప్రజలు, రైతులపై పడే ప్రభావాన్ని తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. తాగునీటి సరఫరా, నీటి వనరుల పరిరక్షణ, సాగునీటికి విద్యుత్ సరఫరా, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, కరువు నివారణకు ముందస్తు చర్యలు వంటి కీలక అంశాలపై అఖిలపక్ష నాయకుల నుంచి మిగతా 2లో..

కరవును ఎదుర్కొనేందుకు అఖిలపక్ష సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రకృతి విపత్తును అధిగమించేందుకు సానుకూల, నిర్మాణాత్మక వైఖరితో ముందుకు వెళ్లతామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఎల్‌నినో కారణంగా తెలంగాణలో నెలకొన్న కార్యాచరణపై, కరవు పరిస్థితులను ఎదుర్కొనేదెలా అనే అంశంపై అఖిలపక్ష భేటీలో చర్చించారు.

## బటన్ అయినా, బ్యాలెట్ అయినా.. ఫలితం ఒక్కటే

**బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరిగినా ఓడిపోయారు**
**నా జీవితం ఉపాధ్యాయుల ఆశయానికే అంకితం**
**కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు**



బ్యాలెట్ పేపర్లు, ఈవీఎంల వినియోగంపై దేశవ్యాప్తంగా రాజకీయ చర్చ కొనసాగుతున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయిందని ప్రస్తావిస్తూ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఆసక్తికరమైన పోస్టు పెట్టారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, కర్ణాటక రాష్ట్రాల్లోని 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయని మిగతా 2లో..

## కర్ణాటక క్లీన్‌స్వీప్ చేసిన ఎన్డీయే

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ షాక్..**
**బీజేపీకి మూడు, జేడీఎస్‌కు ఒక స్థానం..**
**బిహార్‌లో ప్రశాంత్ కిశోర్ పార్టీకి తొలి విక్టరీ**

కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో నాలుగు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష బీజేపీ-జేడీఎస్ (ఎన్డీయే) కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఫలితాల్లో బీజేపీ మూడు స్థానాల్లో విజయం సాధించగా, దాని మిత్రపక్షమైన జేడీఎస్ ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోయింది. రాష్ట్రంలోని రెండు పట్టభద్రుల, రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాలకు అక్టోబర్ 23న పోలింగ్ జరిగింది. అక్టోబర్ 27న వెలువడిన తుది ఫలితాల్లో ఎన్డీయే కూటమి మొత్తం నాలుగు స్థానాలనూ గెలుచుకున్నట్లు మిగతా 2లో..




## స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం..

**టోలెడో ప్రావిన్స్‌లో ఢీకొన్న రెండు రైళ్లు**
**64 మంది మృతి..**
**పలువురికి గాయాలు**
**కొనసాగుతున్నసహాయక చర్యలు**

స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. దేశంలోని మధ్య ప్రాంతమైన టోలెడో ప్రావిన్స్‌లో బుధవారం రెండు హైస్పీడ్ రైళ్లు ఢీకొన్న ఘటనలో కనీసం 64 మంది మరణించినట్లు ప్రాథమిక నివేదికలు వెల్లడించాయి. ఈ ప్రమాదంతో మాడ్రిడ్ నుంచి సియుడాడ్ రియల్, అండలూసియా ప్రాంతాలకు వెళ్లే రైలు సర్వీసులను నిలిపివేశారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా వెల్లడికాలేదు. స్పెయిన్ రైల్వే మౌలిక సదుపాయాల నిర్వహణ సంస్థ ఏడీఐఎఫ్ ప్రమాదం వివరాలు 2లో..

## పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు..

**జయేశ్ రంజన్ అటవీ శాఖకు బదిలీ**
**జయేశ్, దానకిశోర్ సహా 12మంది బదిలీ**
**ఈ నెలాఖరున దాన కిశోర్ పదవీ విరమణ..**
**గవర్నర్ స్పెషల్ సీఎస్‌గా పునర్నియామకం**



తెలంగాణ రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌లు బదిలీ అయ్యారు. పలువురు అధికారులకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారుల బాధ్యతల్లో మార్పులు చేసింది. హెచ్ఎండీఏ పరిధిలోని మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయేష్ రంజన్‌ను ఈఎఫ్ఎస్ అండ్ టీ శాఖ వివరాలు 2లో..

## క్యాన్సర్ చికిత్స ఇక మరింత చవక..

**మందుల ధరలు తగ్గించిన కేంద్రం..**
**నవంబరు 9 నుంచే ధరలు అమల్లోకి!**

క్యాన్సర్ చికిత్స విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్యాన్సర్ చికిత్సలో వినియోగించే 543 బ్రాండ్ల ఔషధాల ధరలను సవరిస్తూ జాతీయ ఫార్మాస్యూటికల్ ధరల నిర్ణయ సంస్థ ఓ ప్రకటన చేసింది. ఈ కొత్త ధరలు నవంబర్ 9 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నిర్ణయంతో అత్యంత ఖరీదైన కొన్ని క్యాన్సర్ మందుల ధరలు 80% పైగా తగ్గనున్నాయి. కేంద్ర రసాయనాలు, వివరాలు 2లో..

## ఆంధ్రప్రదేశ్ అతలాకుతలం

- అర్నబ్ తుపానుతో ఇప్పటికే కుండపోత..
- అర్నబ్ ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- ఉప్పాడ తీరంలో 30 ఇళ్లు నేలమట్టం..
- పలుచోట్ల వరదలకు కొట్టుకుపోయిన రోడ్లు
- తుపానుతో అతలాకుతలమైన కోస్తా జిల్లాలు
- మరో 7 రోజుల పాటు భారీ వర్ష సూచన
- తుపాను బాధితులకు భారీ ప్యాకేజీ
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు..
- ఇళ్ల నష్టానికి ఆర్థిక సాయం అందజేత..
- ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- తెలంగాణలోనూ అర్నబ్ సైక్లోన్ ప్రభావం
- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- ఉమ్మడి ఖమ్మం జిల్లాపై అర్నబ్ ప్రభావం
- జిల్లావ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు



అర్నబ్ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలతో పాటు మిగిలిన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. చాలా చోట్ల బలంగా వీస్తున్న గాలులకు చెట్లు, ఇళ్లు ధ్వంసం అయ్యాయి. ఈ క్రమంలో రాష్ట్రానికి మరో ఏడు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, కోస్తాంధ్ర, యానాంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం వివరాలు 2లో..

## రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన

**అనవసరంగా బీఆర్ఎస్ నేతలను దిగ్బంధించారు**
**ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా అడ్డుకున్నారు**
**ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారు**
**రైతులను ఆదుకోవడం చేతకాని ప్రభుత్వమిది**
**ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు**



మూసీ నది ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకాకుండా బీఆర్ఎస్ నేతలను గృహనిర్బంధం చేశారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పాలన సాగిస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. హైదరాబాద్‌లోని వాలంతరిలో మూసీ మిగతా 2లో..

## ఉద్యోగులకు, పెన్షనర్లకు 3శాతం డీఏ పెంపు

**కీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర కేబినెట్**
**పెంపుతో 60 నుంచి 63 శాతానికి పెరిగిన డీఏ**



ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు గుడ్ న్యూస్. 1.17 కోట్లకుపైగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చేలా కరవు భత్యం (డీఏ), కరవు సహాయం (డీఆర్)ను 3 శాతం మేర పెంచడానికి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. అంతేకాదు కేంద్ర కేబినెట్ బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.10 వేల కోట్లతో కంటైనర్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రమోషన్ స్కీమ్‌కు ఆమోదం తెలిపింది. అలాగే రూ.7,395 కోట్లతో పీఎం వికసిత్ గ్రామ్ స్వరాజ్ యోజనకు, రూ.1,856 కోట్లతో ఖేలో ఇండియా స్పోర్ట్స్ గూడ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ స్కీమ్‌కు ఆమోదం తెలిపింది. కేంద్ర సమాచార, మిగతా 2లో..

# ప్రకృతి విపత్తును అధిగమిద్దాం

మొదటిపేజీ తరువాయి..

సలహాలు, సూచనలు స్వీకరించినట్లు వివరించారు. తదుపరి కార్యాచరణను నిర్ణయించే సమయంలో వారి అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా ఎదురవుతున్న సవాళ్లను నిర్మాణాత్మక దృక్పథంతో పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. నదీజలాల అంశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను, తెలంగాణ రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వారు చర్చించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి సీతక్క, వాకిటి శ్రీహరి, చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు, ఎల్‌నినో నోడల్ అధికారి రామకృష్ణారావులు హాజరయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేత అంజన్‌కుమార్ యాదవ్, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వినోద్‌కుమార్, ఎల్.రమణ, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, బీజేపీ ప్రతిపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కొమురయ్య, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం ప్రతిపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ప్రొఫెసర్ సింహాద్రి, వెంకటేశ్వర్లు, ఆర్జేడీ నాయకురాలు శోభ యాదవ్, బీఎస్పీ రాష్ట్ర నాయకుడు శ్రీరామ్ కృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు హేమ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రావొద్దు..

మొదటిపేజీ తరువాయి..

బోధి పెవిలియన్‌లో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లో తాగునీటి సరఫరా , మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్‌టీపీలు), శుద్ధి చేసిన నీటి వినియోగంపై అధికారులతో చర్చించారు. హైదరాబాద్ మహా నగర అవసరాలను దృష్టిలో ఉంచుకుని రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని.. తాగునీటి సరఫరా వ్యవస్థపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో, క్యూర్ పరిధిలోని మురుగునీటి శుద్ధి కేంద్రాలు వంద శాతం సామర్థ్యంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈ ఎస్టీపీ ప్లాంట్ల నిర్వహణలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని.. నీటి శుద్ధి ప్రక్రియలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. నీటి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి ఎస్టీపీ వద్ద ప్రత్యేక అధికారిని నియమించాలని.. అన్ని ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్లాంట్ల పనితీరును ఎప్పటికప్పుడు హైడ్రా అధికారులు పరిశీలించాలని సూచించారు. ఎస్టీపీల నిర్వహణకు సౌర విద్యుత్‌ను వినియోగించే అవకాశాలను కూడా పరిశీలించాలని రెడ్కో ఉన్నతాధికారులకు తెలిపారు. ప్రైవేట్ ఎస్‌టీపీల ఏర్పాటును ప్రోత్సహించాలని పేర్కొన్నారు. తాగునీటిపై ఒత్తిడి తగ్గించేందుకు శుద్ధి చేసిన నీటిని ఇతర అవసరాలకు వినియోగించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయం, ముఖ్యమంత్రి కార్యాలయం, ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని ప్రాంతాలు, మెట్రో రైలు సహా ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో పచ్చదనం నిర్వహణకు ట్రీటెడ్ వాటర్‌ను ఉపయోగించాలని సూచించారు. పబ్లిక్ పార్కుల నిర్వహణ, రోడ్ల శుభ్రత వంటి పనులకు కూడా శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని తెలిపారు. భవన నిర్మాణ పనుల్లో శుద్ధి చేసిన నీటిని ఉపయోగించాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. భవన నిర్మాణ అనుమతుల సమయంలోనే ఈ నిబంధనను అమలులోకి తీసుకురావాలని సూచించారు. డేటా సెంటర్లకు సైతం శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఇలా తాగునీటికి ప్రత్యామ్నాయంగా ట్రీటెడ్ వాటర్ వినియోగాన్ని పెంచడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరత ముప్పును తగ్గించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ట్యాంకర్లను ట్రాక్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ట్రీటెడ్ వాటర్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ నీటి కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎస్టీపీల నిర్వహణ, శుద్ధి చేసిన నీటి సరఫరా, వినియోగానికి సంబంధించిన ఆదేశాలు నవంబర్ 1వ తేదీ నుంచి అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం 26 ఎస్టీపీల నుంచి గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని పంపిణీ చేస్తున్నట్లు జలమండలి అధికారులు.. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. వినియోగదారుల నుంచి నీటికి ధర వసూలు చేయకుండా కేవలం రవాణా రుసుము మాత్రమే తీసుకుంటున్నట్లు తెలిపారు. మొత్తంగా హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు.. శుద్ధి చేసిన నీటిని విస్తృతంగా వినియోగించేలా వ్యవస్థను బలోపేతం చేయడంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించింది.

# బటన్ అయినా, బ్యాలెట్ అయినా.. ఫలితం ఒక్కటే

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని మోదీ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించారని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ ఎన్ని స్థానాలు గెలుచుకుందో ఊహించాలంటూ ప్రశ్నించారు. పోస్టుకు ఆలోచిస్తున్నట్లుగా ఉన్న ఎమోజీని కూడా జతచేశారు. ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలు ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ విధానాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ రాజకీయ వైఖరిపై ఆయన విమర్శలు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలోని నాలుగు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ--జేడీ(ఎస్) కూటమి విజయం సాధించింది. కాంగ్రెస్‌కు ఈ రాష్ట్రంలో ఒక్క సీటు కూడా దక్కలేదు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ, సమాజ్‌వాదీ పార్టీలు పలు స్థానాలను గెలుచుకున్నాయి. బీహార్‌లో ఆర్జేడీ, బీజేపీ, జన సూరాజ్ పార్టీ, స్వతంత్ర అభ్యర్థులు విజయాలు సాధించారు. దర్భంగా టీచర్స్ నియోజకవర్గంలో జన సూరాజ్ పార్టీ విజయం సాధించడం ఆ పార్టీకి కీలక పరిణామంగా నిలిచింది. మహారాష్ట్రలోని కొన్ని స్థానాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రతిపక్షాలు గత కొంతకాలంగా ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఓట్ల చోరీ, ఎన్నికల నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ ఆరోపణలు చేస్తుండగా, బీజేపీ వాటిని ఖండిస్తోంది. బ్యాలెట్ పేపర్ల ద్వారా జరిగిన ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయం సాధించలేకపోయిందంటూ బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా, నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 'ఓటును కాపాడండి--దేశాన్ని కాపాడండి' పేరుతో భారీ ర్యాలీ నిర్వహించేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు రానున్న రోజుల్లో రాజకీయ చర్చను మరింత వేడెక్కిస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ ఎన్నిస్థానాలు గెలుచుకుందో చూద్దాం. కర్ణాటక శాసన మండలిలో రెండు ఉపాధ్యాయ, రెండు పట్టభద్రుల స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఎన్‌డీఏ తరఫున ముగ్గురు బీజేపీ అభ్యర్థులు, ఒక జేడీ(ఎస్) అభ్యర్థి బరిలోకి దిగారు. బెంగళూరు ఉపాధ్యాయ స్థానంలో, జేడీ(ఎస్) అభ్యర్థి ఏపీ రంగనాథ్, ఐదుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీగా గెలిచిన పుట్టన్నను ఓడించారు. అయితే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఘోరంగా పరాజయం పాలైంది. పోటీ చేసిన నాలుగు స్థానాల్లోనూ ఓడిపోయి ఖాతా తెరవలేకపోయింది. అక్కడ ప్రతిపక్ష జేడీఎస్ అధికార కాంగ్రెస్ నుంచి ఒక స్థానాన్ని కైవసం చేసుకోగా, దాని మిత్రపక్షమైన బీజేపీ మూడు స్థానాలను నిలబెట్టుకుంది. ఉత్తరప్రదేశ్‌లో 6 ఉపాధ్యాయ, 5 పట్టభద్రుల నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ స్పష్టమైన ఆధిక్యత కనబరిచింది. మొత్తం స్థానాల్లో బీజేపీ ఐదు శాసనమండలి స్థానాలను గెలుచుకోగా, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పా) మూడు స్థానాల్లో విజయం సాధించింది. ఇక, బిహార్‌లోని 4 స్థానాల్లో ఫలితాలు సమానంగా ఉన్నాయి. బీజేపీ, జేడీయూ, ఆర్‌జేడీ, ఒక స్వతంత్ర అభ్యర్థి ఒక్కో స్థానాన్ని గెలుచుకున్నారు. కాగా, ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని 'జన్ సురాజ్ పార్టీ' అక్కడ ఒక స్థానాన్ని గెలుచుకుని తన ఎన్నికల ఖాతాను తెరిచింది. మహారాష్ట్ర శాసనమండలి ఎన్నికల్లో పుణే ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి కౌస్తుభ్ గవాడే ఘన విజయం సాధించారు. మొత్తం 28 రౌండ్ల ఓట్ల లెక్కింపు ముగిసేసరికి బీజేపీ అభ్యర్థి కౌస్తుభ్ గావడేకు 23,117 ఓట్లు సాధించాడు. ప్రత్యర్థి, మిత్రపక్షమైన శివసేన మద్దతు ఉన్న అభ్యర్థి సచిన్ సనాప్‌పై విజయం సాధించారు. సచిన్ సనాప్‌కు 16,347 ఓట్లు వచ్చాయి. ఈ పోటీలో ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్సీ జయంత్ అసగావ్‌కర్ ఓటమి పాలయ్యారు.

# ఉద్యోగులకు, పెన్షనర్లకు 3శాతం డీఏ పెంపు

మొదటిపేజీ తరువాయి..

ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, దీపావళికి ముందు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ డీఏ, డీఆర్‌లను పెంచాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంతేకాదు ఈ డీఏ, డీఆర్‌ల పెంపు 2026 జులై 1 నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల 48.54 లక్షల మంది ఉద్యోగులు, 68.71 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. కార్గో కంటైనర్ల దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు కేంద్ర కేబినెట్ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.10వేల కోట్లతో 'కంటైనర్ తయారీ ప్రోత్సాహక పథకం'ను ఆమోదించింది. భారతదేశాన్ని కంటైనర్ల తయారీలో స్వయంసమృద్ధిగా మార్చడం, అంతర్జాతీయ రవాణా రంగంలో మన దేశ వాటాను పెంచడమే లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకువచ్చింది. ఇందులో భాగంగా, కంటైనర్ల తయారీ సంస్థలకు- వడ్డీ రాయితీలు, నిర్వహణ ఖర్చులు, టెస్టింగ్ ఒ సర్టిఫికేషన్, భూమి లీజింగ్ విషయంలో సాయం అందిస్తారు. ఈ పథకం కింద ప్రయోజనాలు పొందాలంటే, కంపెనీలు కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అవి ఏమిటంటే, కొత్తగా ఏర్పాటు చేసే ఫ్యాక్టరీలకు గ్రీన్‌ఫీల్డ్ సౌకర్యం ఉండాలి. ఏడాదికి కనీసం లక్ష కంటైనర్లు తయారు చేసే సామర్థ్యం ఉండాలి. ఆ ప్రామాణిక కంటైనర్ల సైజు ఇరవై అడుగుల పొడవు ఉండాలి. ఇప్పటికే ఉన్న ఫ్యాక్టరీలు తమ ప్లాంట్‌ను విస్తరించుకోవాలంటే, ఏడాదికి అదనంగా 25వేలు కంటైనర్లను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. అంతేకాదు ప్రభుత్వ ప్రాథమిక ఆమోదం లభించిన మూడేళ్లలోపు ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని పూర్తి చేసి, కంటైనర్ల ఉత్పత్తిని ప్రారంభించాల్సి ఉంటుంది. అంతేకాదు ఈ ఫ్యాక్టరీల్లో తయారయ్యే కంటైనర్లు తప్పనిసరిగా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ప్రధానమంత్రి వికసిత్ గ్రామ స్వరాజ్ యోజనకు రూ.7,395 కోట్లను కేటాయింపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనిపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ, గ్రామీణ పరిపాలనలో ఇది ఒక సంచలనాత్మకమైన మార్పు, ఇది ఒక నూతన ఒరవడి అని అన్నారు. "ఇకపై గ్రామ పంచాయితీలే తమ గ్రామాల్లో ఉన్న వనరులను, అక్కడి సమస్యలను, లోపాలను స్వయంగా గుర్తించి, అక్కడి అవసరాలకు అనుగుణంగా సొంతంగా అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసుకునేలా ఈ పథకం వీలు కల్పిస్తుంది. అలాగే పంచాయితీల్లో గెలిచిన ప్రజాప్రతినిధులకు గ్రామాన్ని ఎలా ప్రగతి పథంలో నడపాలి. నిధులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాలపై సాధారణ, ప్రత్యేక శిక్షణ ఇస్తారు. దీనివల్ల వారిలో పరిపాలనా సామర్థ్యాలు పెరుగుతాయి. అంతేకాదు గ్రామాలు కేంద్ర ఆర్థిక సంఘం ఇచ్చే గ్రాంట్లను సరైన పద్ధతిలో ఎలా వాడుకోవాలో నేర్పిస్తారు. వీటితోపాటు గ్రామ పంచాయితీలు తమ సొంత వనరుల ద్వారా ఆదాయాన్ని ఎలా పెంచుకోవాలో మార్గనిర్దేశం చేస్తారు. దీని వల్ల గ్రామపంచాయితీలు స్వయంసమృద్ధిని సాధించడానికి వీలవుతుంది" అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉంది. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సిద్ధమైన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డిలను పోలీసులు శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో గృహ నిర్బంధం చేశారు. తెల్లవారుజాము నుంచే వారి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించి, బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ ఘటనపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. "కరవుతో రైతులు అల్లాడుతుంటే ఆదుకోవడం చేతకాని ప్రభుత్వం, రూ. 1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన పేరుతో కమిషన్ల కోసం ప్రాజెక్టులు చేపడుతోంది" అని ఆరోపించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన ముసుగులో జరుగుతున్న దోపిడీ యత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని, కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా అరెస్టులను ఖండించారు. ఇది అప్రజాస్వామిక చర్య అని, మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తున్నందుకే తమను అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. గృహనిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను తక్షణమే విడుదల చేయాలని పార్టీ తరఫున డిమాండ్ చేశారు.




# 'సర్'.. ఏది సత్యం!?

దేశంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, బ్యాలెట్ పేపర్, ఓటర్ల జాబితాల చుట్టూ తిరుగుతున్న రాజకీయం మరోసారి తీవ్రరూపం దాల్చింది. నవంబర్ 1న విపక్ష ఇండియా కూటమి చేపట్టబోయే ర్యాలీపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మరోవైపు సర్ ప్రక్రియలో జరిగిన లోపాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ఇంత జరుగుతున్నా ప్రజల్లో ఎదో ఒకమూలనా ఓ ప్రశ్న తొలుస్తూనే ఉంది. జరుగుతున్న పరిణామాలపై అయోమయంలో పడ్డారు. ఇంతకీ ఏది నిజం? ఈసీ తలపెట్టిన సర్ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేవా? లేక ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయా? ఇదే వేయి డాలర్ల ప్రశ్న. కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి, అర్థరహితమైనవి. విపక్ష పార్టీలు రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే సత్తా లేక, ఎన్నికల్లో గెలవలేక ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తూ ప్రజలను కావాలనే తప్పుదోవపట్టిస్తున్నాయి. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ వంటి అత్యున్నత రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నాయి. ఈ సమగ్ర సవరణ ప్రక్రియను సుప్రీంకోర్టు ఇప్పటికే సమర్థించినా, దీనిపై రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, కాంగ్రెస్ నేతలు నిరసనల పేరుతో వింత చేష్టలకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానించడమే. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంత ముఖ్యమో, ఆ ఎన్నికలకు ఆధారమైన ఓటర్ల జాబితా స్వచ్ఛంగా ఉండటం అంతకంటే ముఖ్యం. మరణించిన, నివాసం మారిన, రెండు చోట్ల ఓటు ఉన్న, నకిలీ ఓటర్లు జాబితాలో కొనసాగితే ప్రజాతీర్పే ప్రశ్నార్థకమవుతుంది. ఈ లోపాలను సరిదిద్దడానికే భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టింది. అయితే ఈ ప్రక్రియ ద్వారా నిజమైన ఓటర్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండీ కూటమి అబద్ధపు ప్రచారానికి దిగింది. జాబితా నుంచి ఒక్క నిజమైన ఓటరునైనా అక్రమంగా తొలగించినట్టు ఆ నేతలు ఇప్పటివరకు నిరూపించలేకపోయారు. ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రతిపక్షాలు ఎన్నికల సంఘంపై చేసే దాడి ఇది. రాజ్యాంగంలోని 324వ అధికరణం, ప్రజాప్రాతినిధ్య చట్టం--1950లోని 21వ విభాగం ఎన్నికల సంఘానికి ప్రత్యేక సమగ్ర సవరణ అధికారాన్ని కల్పిస్తున్నాయి. ఇది ఎవరి హక్కులనూ కాలరాసే చర్య కాదు. ఓటర్ల జాబితాను నవీకరించే సాధారణ పరిపాలనా ప్రక్రియ మాత్రమే. ఎన్నికల సంఘం సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తోంది. ముసాయిదా జాబితాను ప్రజల ముందుంచి, అభ్యంతరాలకు, సవరణలకు తగిన గడువు ఇచ్చిన తర్వాతే తుది జాబితాను ప్రకటిస్తోంది. పొరపాటున పేరు గల్లంతైన అర్హులెవరైనా తిరిగి నమోదు చేసుకునే అవకాశమూ ఉంది. ఈ ప్రక్రియ ఎంత విస్తృతంగా సాగిందో గణాంకాలే చెబుతున్నాయి. దేశంలోని 95 కోట్ల ఓటర్లలో 82 కోట్ల మంది గణనలో పాల్గొన్నారు. పదకొండు లక్షల మందికి పైగా ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయగా, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన 35 లక్షల మంది ప్రతినిధులు ప్రతి దశనూ పర్యవేక్షించారు. అన్ని పక్షాల ప్రతినిధులు కళ్లారా చూస్తుండగా రహస్యంగా ఓట్లను తొలగించడం ఎలా సాధ్యం? ఈ తనిఖీలో 2.89 కోట్ల మంది మరణించిన వారి పేర్లు, 1.01 కోట్ల నకిలీ పేర్లు ఉన్నట్టు తేలింది. అభ్యంతరాల ఆధారంగా ఫారం--7 దరఖాస్తుల ద్వారా దేశవ్యాప్తంగా కేవలం 29 లక్షల పేర్లను మాత్రమే చట్టబద్ధంగా తొలగించారు. మరోవైపు ఫారం--6 దరఖాస్తుల ద్వారా రెండు కోట్లకు పైగా కొత్త ఓటర్లు జాబితాలో చేరారు. అర్హుడైన ప్రతి పౌరుడికీ ఓటర్ల జాబితాలో చోటు కల్పించడమే ఈ ప్రక్రియ ఉద్దేశమని ఇది స్పష్టం చేస్తోంది. స్వతంత్ర భారతంలో ఇప్పటివరకు ఎనిమిదిసార్లు ఈ ప్రక్రియ జరగ్గా, వాటిలో అత్యధికం కాంగ్రెస్ హయాంలోనే జరిగాయి. అప్పుడు సక్రమమైన ప్రక్రియ ఇప్పుడు అక్రమం ఎలా అవుతుంది? కేరళలో ఈ సవరణ పూర్తయిన తర్వాతే ఎన్నికలు జరిగాయి. అక్కడ కాంగ్రెస్ గెలిచినప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకు? శశిథరూర్, రమేశ్ చెన్నితల, సచిన్ పైలట్ వంటి కాంగ్రెస్ నేతలే నకిలీ ఓట్ల ఏరివేతకు ఈ ప్రక్రియ అవసరమని మద్దతు పలికారు. 42 మంది మాజీ న్యాయమూర్తులు ఎన్నికల సంఘానికి మద్దతుగా బహిరంగ లేఖపై సంతకం చేస్తూ, ఆధారాలు లేని ఆరోపణలను తప్పుపట్టారు. కాంగ్రెస్ ఆందోళన వెనుక ఉన్నది ఓటమి భయమే. 1952లో 45శాతంగా ఉన్న ఆ పక్షం ఓట్ల శాతం 2024 నాటికి 21శాతానికి పడిపోయింది. ప్రజల విశ్వాసం కోల్పోయిన ప్రతిసారీ రాజ్యాంగ సంస్థలపై బురదజల్లడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. ఎన్నికల సంఘం నిష్పాక్షికతను ప్రశ్నిస్తున్న ఆ పక్షం, ఒకప్పుడు ఎన్నికల సంఘానికి సారథ్యం వహించిన ఎం.ఎస్.గిల్ పదవీ విరమణ తర్వాత కాంగ్రెస్‌లో చేరి కేంద్రమంత్రి అయిన సంగతిని మరిచిపోయింది. అలాగే టి.ఎన్.శేషన్ పదవీ విరమణ తర్వాత గాంధీనగర్ నుంచి కాంగ్రెస్ టిక్కెట్‌పై పోటీ చేయలేదా? మరో సీఈసీ నవీన్ చావ్లా నిష్పాక్షికతపైనా అప్పట్లో తీవ్ర ప్రశ్నలు తలెత్తాయి. ఎన్నికల అక్రమాల గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు ఉన్నదా? ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకున్నారన్న ఆరోపణలు రుజువై 1975లో ఇందిరా గాంధీ ఎన్నిక రద్దయిన ఉదంతం ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయం. తీవ్ర వ్యతిరేకత నడుమ ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించినవేళ చోటుచేసుకున్న 1988 నాటి అస్సాం నెల్లి మారణకాండ భారీ ప్రాణనష్టాన్ని మిగిల్చింది. ఏది ఏమైనా ఈ సమస్య మరింత జటిలం కాకుండా త్వరగా సమసిపోయేలా చర్యలు చేపట్టాలని నిపుణులు కోరుకుంటున్నారు.

# కర్ణాటక క్లీన్‌స్వీప్ చేసిన ఎన్డీయే

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ నియోజకవర్గాల్లో 74 శాతం నుంచి 87 శాతం మధ్య మెరుగైన పోలింగ్ శాతం నమోదైంది. అందరి దృష్టిని ఆకర్షించిన బెంగళూరు టీచర్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ పుట్టన్న ఓటమి పాలయ్యారు. బీజేపీ మద్దతుతో బరిలోకి దిగిన జేడీఎస్ అభ్యర్థి ఏపీ రంగనాథ్, పుట్టన్నపై 908 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. రంగనాథ్‌కు 10,810 ఓట్లు రాగా, పుట్టన్నకు 9,902 ఓట్లు పోలయ్యాయి. మిగిలిన మూడు స్థానాలను బీజేపీ అభ్యర్థులు గెలుచుకున్నారు. నార్త్-ఈస్ట్ టీచర్స్ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్సీ శశిల్ జి.నమోషి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. సౌత్-ఈస్ట్ గ్రాడ్యుయేట్స్ నుంచి కేఎం సురేశ్, వెస్ట్ గ్రాడ్యుయేట్స్ స్థానం నుంచి ఎస్‌వీ సంకనూర్ విజయం సాధించారు. ఈ ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతకు నిదర్శనమని ఎన్డీయే కూటమి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ మెజారిటీపై ఎలాంటి ప్రభావం చూపవని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన సురాజ్ పార్టీ, బిహార్ రాజకీయాల్లో మరో ముందడుగు వేసింది. తొలిసారిగా ఆ పార్టీ బిహార్ శాసనమండలిలో (ఎగువ సభ) అడుగుపెట్టింది. దర్భంగా ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి జన సురాజ్ అభ్యర్థి సురేశ్ ప్రసాద్ రాయ్ విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ, బిహార్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మదన్ మోహన్ ఝూపై 324 ఓట్ల తేడాతో ఆయన గెలుపొందారు. అక్టోబర్ 27న జరిగిన ఓట్ల లెక్కింపులో సురేశ్ ప్రసాద్ రాయ్‌కు 2,574 ఓట్లు రాగా, మదన్ మోహన్ ఝూకు 2,187 ఓట్లు పోలయ్యాయి. సీపీఎం అభ్యర్థి రామ్‌దేవ్ రాయ్ 1,498 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ విజయంతో జన సురాజ్ పార్టీ శాసనమండలిలో తన ఖాతా తెరిచింది. బిహార్‌లో అక్టోబర్ 23న మొత్తం 8 ఎమ్మెల్సీ స్థానాలకు (4 గ్రాడ్యుయేట్, 4 ఉపాధ్యాయ) ఎన్నికలు జరిగాయి. ఫలితాల్లో అధికార ఎన్డీయే కూటమి 5 స్థానాలను గెలుచుకోనుండగా, రెండు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. జన సురాజ్ పార్టీ ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ఎన్నికల్లో జన సురాజ్ మొత్తం 8 స్థానాల్లోనూ పోటీ చేయడం గమనార్హం. ఇటీవలే బంకీపూర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో గెలిచి శాసనసభలో ప్రవేశించిన జన సురాజ్, ఇప్పుడు శాసనమండలిలోనూ ప్రాతినిధ్యం సంపాదించడం పార్టీకి కీలక మైలురాయిగా భావిస్తున్నారు.

# డిజిటల్ అరెస్ట్ అనేది ఓ దారుణమైన దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

దేశవ్యాప్తంగా నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఒకచోటకు చేర్చాలన్న నిందితుల పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. నిందితుల సౌలభ్యం కోసం బాధితులను ఇబ్బంది పెట్టలేమని తేల్చిచెప్పింది. ఈ డిజిటల్ అరెస్ట్ స్కామ్స్‌పై స్వతంత్ర దర్యాప్తు కొనసాగుతుందని స్పష్టం చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహన త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సీజేఐ సూర్యకాంత్ డిజిటల్ అరెస్టు స్కామ్‌లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బలహీనమైన, పదవీ విరమణ చేసిన సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకొని డిజిటల్ అరెస్టులకు పాల్పడుతున్న వారిపై, వారి వెనుకున్న సూత్రధారులపై ఆయన మండిపడ్డారు. డిజిటల్ అరెస్టు అనేది సాధారణం దోపిడీ కంటే చాలా దారుణమైనదని అభివర్ణించారు. "దోపిడీ అనేది అత్యంత సాధారణ నేరం. కానీ డిజిటల్ అరెస్టు స్కామ్‌లు ద్వారా జరిగేది అంతకంటే చాలా పెద్దది. మోసగాళ్లు వీడియో కాల్స్ ద్వారా ఈ మోసాలకు పాల్పడుతున్నారు. వీళ్లు ఏమాత్రం దయ లేని నేరస్థులు. అందుకే వారిని శిక్షించే విషయంలో కూడా అదే విధమైన కఠిన పద్ధతి ఉండాలి. అంతేకాకుండా విచారణకు ముందే వారిని శిక్షించడానికి చట్టంలో ఏమైనా అవకాశం ఉంటే, దానిని కూడా అనుసరించాలి" అని సీజేఐ అన్నారు. బుధవారం సుప్రీంకోర్టు ముందు హాజరైన పిటిషనర్లలో కొందరు, సైబర్ క్రైమ్ కేసులో నిందితులుగా ఉండడం గమనార్హం. అయితే వారి తరఫున హాజరైన న్యాయవాది భిన్నమైన వాదన వినిపించారు. తమ పిటిషనర్లు కూడా సైబర్ దాడుల బాధితులేనని అన్నారు. పిటిషనర్లకు తెలియకుండా, వారి బ్యాంకు ఖాతాలను 'మ్యూల్ అకౌంట్స్'గా సైబర్ నేరగాళ్లు ఉపయోగించారని చెప్పారు. అంతేకాదు తాను కూడా ఈ డిజిటల్ స్కామ్ బాధితుడినేనని ఆయన చెప్పారు. తనకు జరిగిన మోసాన్ని తెలుసుకున్న వెంటనే తాను స్వయంగా జమ్మూకశ్మీర్ అధికారులకు ఫిర్యాదు చేశానని సదరు న్యాయవాది పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి నిధుల స్వీకరణ, మళ్లింపుపై దిల్లీలోని మందిర్ మార్గ్ సైబర్ పోలీసులు ఇప్పటికే దర్యాప్తు చేపట్టారని సదరు న్యాయవాది పేర్కొన్నారు. అందువల్ల ఇతర రాష్ట్రాల్లో నమోదైన కేసులను ఒక్కచోటకే చేర్చాలని అభ్యర్థించారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు, నిందితుల సౌలభ్యం కోసం బాధితుల హక్కులను కాలరాయలేమని అన్నారు. అలాగే స్వతంత్ర దర్యాప్తు కొనసాగుతుందని స్పష్టం చేసింది. పిటిషనర్ల అభ్యర్థనను కొట్టివేసింది. "బాధితులు ఎక్కడైతే బాధితులు అయ్యారో, దర్యాప్తు కూడా అక్కడే జరగాలి. బాధితులను ఒక చోట చేర్చడం కుదరదు. నిందితుల సౌకర్యం కోసం బాధితులను ఇబ్బందిపెట్టలేం. ఈ వ్యవస్థీకృత నేర కార్యకలాపాల్లో పెద్దవారు ఉన్నారని మీరు అంటున్నారు. వారి మాటలకు మీరు ప్రభావితం అయ్యారని చెబుతున్నారు. అందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న బాధితులను దిల్లీకి లాక్కురావాలా?" అని జస్టిస్ బాగ్చీ ప్రశ్నించారు. అంతేకాదు వివిధ రాష్ట్రాల్లో డిజిటల్ అరెస్టు కేసులపై జరుగుతున్న దర్యాప్తును అడ్డుకోవడానికి దీనిని ఒక సాధనంగా ఉపయోగించవద్దని జస్టిస్ బాగ్చీ పిటిషనర్లను గట్టిగా హెచ్చరించారు. "నేడు ఈ డిజిటల్ అరెస్టులపై ఈ దేశవ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న దర్యాప్తులను పట్టాలు తప్పించడానికి మిమ్మల్ని నేరగాళ్లు ఒక ఎరగా వాడుకుంటున్నారు. అయితే మేము ఈ ఎరను మింగబోము" అని ఆయన అన్నారు. దీనితో సదరు పిటిషనర్లు తమ పటిషన్‌ను ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకున్నారు.

# మళ్లీ ఫారం- 6 ఎందుకు?

మొదటిపేజీ తరువాయి..

అని అత్యున్నత న్యాయస్థానం గుర్తు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహన సభ్యులుగా ఉన్న ధర్మాసనం బుధవారం రోజు ఈ అంశంపై విచారణ చేపట్టింది. సర్ ప్రక్రియ సమయంలో ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసుల్లో పారదర్శకత లేదంటూ దాఖలైన పిటిషన్లను విచారిస్తూ సుప్రీం కోర్టు బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. సాధారణంగా చిరునామా మార్పులు లేదా ఇతర ఓటరు వివరాల సవరణల కోసం ఫారం- 8 ఉపయోగిస్తారని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఓటరుగా నమోదైన వ్యక్తిని ముసాయిదాలో పేరు పోయినంత మాత్రాన మళ్లీ కొత్త ఓటరు కింద నమోదు చేసుకోవాలని పరిగణించడం సరైన విధానమా అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. మరోవైపు ఓటరు జాబితాలో పేరున్న వ్యక్తి మళ్లీ ఫారం- 6 సమర్పించాల్సి రావడం అనేది తీవ్ర అసమానతలకు దారితీస్తుందని జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి అభిప్రాయపడ్డారు. ఓటు హక్కు అనేది పౌరులకు అత్యంత కీలకమైనదని, దానిని నిర్లక్ష్యంగా అంత తేలికగా తొలగించలేరని స్పష్టం చేశారు. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది ప్రశాంత్ భూషణ్- నివాసం మారడం లేదా అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో సుమారు 43 లక్షల మంది పేర్లను దిల్లీ ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించారని తెలిపారు. వీరు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించకపోవడంతో పేర్లు చేర్చలేదని వివరించారు. చాలా మందికి ఫారం సమర్పించాలనే విషయం తెలియలేదని, మరికొందరికి పాత చిరునామాలకు ఫారాలు పంపించారని భూషణ్ వాదించారు. అయినా కూడా గతంలో ఓటర్లుగా నమోదైన వారిని ఇప్పుడు తిరిగి జాబితాలో చేర్చాలంటే ఫారం- 6 ఇవ్వాలని అధికారులు అడుగుతున్నట్లు చెప్పారు. ఇలా చేయడం వల్ల ఇంతకుముందు ఎప్పుడూ ఓటరుగా నమోదు కాలేదని, ఓటు హక్కు పొందలేదని తప్పుడు ప్రకటన చేసినట్లవుతుందని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్యుమరేషన్ ఫారం గడువులోగా సమర్పించలేకపోయిన వారికి ఇప్పుడు కూడా అదే ఫారం ఇచ్చే అవకాశం కల్పించాలని సూచించారు. అదే విధంగా నివాసం మారినవారు ఎన్యుమరేషన్ ఫారంతో పాటు ఫారం- 8 సమర్పించేలా అనుమతించాలని కోరారు.నిపై స్పందించిన సుప్రీం కోర్టు- డ్రాఫ్ట్ జాబితా ప్రచురించిన తర్వాత ఎన్యుమరేషన్ ఫారం స్వీకరించడానికి ఎందుకు నిరాకరిస్తున్నారని ఎన్నికల సంఘాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది.

## ధర్మసాగర్ లో మాదిగ విద్యార్థి సమాఖ్య గ్రామ కమిటీ ఎన్నిక.



**సి కె న్యూస్ అక్టోబర్ 28 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద మాదిగ విద్యార్థి సమైక్య ఎం ఎస్ ఎఫ్ ధర్మసాగర్ గ్రామ కమిటీని గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు, బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుల, ఆధ్వర్యం లో ఎం ఎస్ ఎఫ్ ధర్మసాగర్ గ్రామ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది,అధ్యక్షులు మేకల అనుచరణ్ మాదిగ,అధికార ప్రతినిధి బుర్ర చరణ్ మాదిగ ప్రధాన కార్యదర్శి అనుదీప్ మాదిగ, ఉపాధ్యక్షులు చిలుక బన్నీ మాదిగ కార్యదర్శి మేకల వరుణ్ రాజు మాదిగ, సహాయ కార్యదర్శి మాచెర్ల మనోజు మాదిగ, ప్రచార కార్యదర్శి హెచ్ కార్తీక్ మాదిగ, తదితరులను ఎన్నుకోవడ మైనది.

## తుఫాను హెచ్చరిక.. అత్యవసరమైతేనే బయటకు రండి

ప్రజలకు చింతకాని ఎస్ఐ జి. నరేష్ సూచన




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతకాని ఎస్ఐ జి. నరేష్ సూచించారు. అత్యవసర పరిస్థితులు మినహా ఇళ్ల నుంచి బయటకు రావద్దని, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈదురుగాలుల కారణంగా విద్యుత్ తీగలు తెగిపడే ప్రమాదం ఉన్నందున విద్యుత్ స్తంభాలకు, తెగిపడిన తీగలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల సమీపంలో ఆశ్రయం పొందవద్దని సూచించారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎస్ఐ నరేష్ కోరారు.

## ఆదిలాబాద్ పట్టణంలో ఒకటవ తేదీన.జరిగే రైతు గర్జన సభను విజయవంతం చేయాలి - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:**రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా భరోసా ఇవ్వడానికే రైతు గర్జన సభకు కేటీఆర్ హాజరవుతున్నారు
డైట్ గ్రౌండ్ సందర్శన ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం పట్ల వారికి భరోసా కల్పించడానికి మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరిక మేరకు నవంబర్ 1వ తేదీన ఆదిలాబాద్ డైట్ కాలేజి మైదానంలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించే రైతు గర్జన సభకు కేటీఆర్ గారు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా రైతు గర్జన సభకు సంభందించి హలో రైతు ఛలో ఆదిలాబాద్ పోస్టర్ ను మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ విప్ బాల్క సుమన్ గార్లతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ... రైతుల ఆత్మహత్యలు ఆగాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆనాడు ఎదిరించి రాష్ట్రం సాధించిన రైతు కేసీఆర్ గారు రైతులకు అండగా నిలిచి వారిని రాజు చేశారు. మళ్ళీ కాంగ్రెస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరగడం బాధాకరమని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను కేటీఆర్ కలవనున్నారన్నారు. అనంతరం డైట్ మైదానాన్ని సందర్శించి పనులని పరిశీలించారు. జిల్లాలోని ప్రతీ రైతు నవంబర్ 1వ తేదీన రైతు గర్జన సభకు హాజరుకావలన్నారు.

## రైతుల ఎదురుచూపులకు ముందడుగు.. మత్తడి వాగు కెనాల్‌కు నీటి విడుదల

| రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి -- ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:**రైతుల ఎదురుచూపులకు తెరదించుతూ తాంసి మండలంలోని మత్తడి వాగు కెనాల్‌కు నీటిని విడుదల చేయడం రైతులకు ఊరటనిచ్చే విషయమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. రైతులు నీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించుకోవాలని, ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, ఆత్మహత్యలు చేసుకోవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఎలాంటి కష్టాలు ఎదురైనా ఓపికతో, ధైర్యంగా ఉండాలని, రైతులకు అండగా ఉంటూ అందరం కలిసి సమస్యలను ఎదుర్కొందామని భరోసా ఇచ్చారు.అదేవిధంగా, వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తలమడుగు మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటిపొర శస్త్రచికిత్సల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ శ్రీ గొడాం నాగేష్

**సికె.న్యూస్. అదిలాబాద్:**ఆదివాసీ ప్రజలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించడం అభినందనీయం -- ఎంపీ శ్రీ గొడం నగేష్

ఇంద్రవెల్లి: వనవాసీ కళ్యాణ పరిషత్ ఆదిలాబాద్ జిల్లా మరియు శంకర నేత్రాలయ, హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 24వ తేదీ నుంచి ఇంద్రవెల్లిలోనీ శ్రీ నాగోబా విద్యార్థి నిలయం లో నిర్వహిస్తున్న ఉచిత కంటిపొర పరీక్షలు,చికిత్స శిబిరంలో భాగంగా కంటిపొర శస్త్రచికిత్సల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ గోడం నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ గోడామ్ నాగేష్ మాట్లాడుతూ, వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ఉచితంగా కంటిపొర పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి శస్త్రచికిత్సలు అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని అన్నారు.ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టిన శంకర నేత్రాలయ, హైదరాబాద్ వైద్య బృందానికి, వనవాసీ కళ్యాణ పరిషత్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆదివాసీ ప్రాంతాల్లో నివసించే అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యం చేయించుకోలేకపోతున్నారని,అలాంటి వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని,తమ కంటి సమస్యలకు తగిన చికిత్స పొందాలని ఆయన పిలుపునిచ్చారు.



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారూ, అనంతరం శ్రీ వెంకటేశ్వరావు దేశ్పాండే గారు ( ప్రాంత కార్యదర్శి) గారు మాట్లాడుతూ బయట ప్రవేట్ హాస్పిటల్ లో చేయించుకుంటే 50 వేల పై చిలుకు ఖర్చు అవుతుంది .అని ఇలాంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు ఆదివాసి బంధువులకు ధన్యవాదాలు ,తెలుపుతూ .ముందు ముందు జిల్లా లో మరో రెండు చోట్ల ఉచిత కంటి పొర శిబిరం నిర్వహిస్తాం అని దీనికి అందరూ సహకరించాలి వారు తెలియచేశారు ..అనంతరం నాగోబా విద్యార్థి నిలయం లో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ప్రాంత కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరావు దేశ్పాండే నిలయ కార్యదర్శి శ్రీ చింతావార్ ప్రకాష్ జి . బిజెపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు

లాండా సాంగి, అర్లి--బి గ్రామాలకు 33 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు.. ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు



**సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్**
రైతుల విద్యుత్ కష్టాలు తొలగించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి గారికి ధన్యవాదములు తెలిపిన ఆదిలాబాద్ రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు లాండా సాంగి, అర్లి--బి గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు 33 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేయించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారికి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి గారికి ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

లాండా సాంగి, అర్లి--బి గ్రామాల్లో 33 కేవీ సబ్‌స్టేషన్ లేకపోవడంతో రైతులు వ్యవసాయ విద్యుత్ సరఫరా విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు తమ సమస్యను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు.

గ్రామస్తుల సమస్యపై వెంటనే స్పందించిన డాక్టర్ నరేష్ జాదవ్ గారు, అల్లూరి సంజీవరెడ్డి గారు సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారికి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క గారికి లేఖలు రాసి 33 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

ఈ నేపథ్యంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తాజాగా సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభం కావడంతో గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు మీడియా ముఖంగా కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ గారు మాట్లాడుతూ, గతంలో బంగారిగూడ వద్ద ఉన్న సబ్‌స్టేషన్‌పై ఆధారపడటం వల్ల లాండా సాంగి, అర్లి--బి గ్రామాల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. ప్రస్తుతం లాండా సాంగి గ్రామం వద్ద 33 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు కావడం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే రైతులకు విద్యుత్ సరఫరా సమస్యలు గణనీయంగా తగ్గుతాయని, వ్యవసాయ పనులకు మరింత సౌలభ్యం కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సంబంధిత నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిలాబాద్ రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక గ్రామాల కు చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారికి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారికి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారికి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెంకట యాదవ్ గారు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ నల్లగంటి గణేష్ గారు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ బొమ్మకంటి రమేష్ గారు, అర్లి--బి మాజీ గ్రామ సర్పంచ్ శ్రీ వినోద్ గారు, శ్రీ బడాల రమేష్ గారు, శ్రీ తుడం భూమన్న గారు, శ్రీ కొమురం పెంటన్న గారు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామాసం విట్టల్ గారు, శ్రీ బుద్దె సుదర్శన్ గారు, లాండా సాంగి ఉపసర్పంచ్ శ్రీ గొర్ల పోచన్న గారు, శ్రీ గోప వెంకటేష్ గారు, శ్రీ దండు మధుకర్ గారు, సాత్నాల మండల అధ్యక్షులు శ్రీ కినక బాపురావు గారు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఇమ్రాన్ బేగ్ గారు, లాండా సాంగి, అర్లి--బి గ్రామాలకు చెందిన రైతులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని తమ కృతజ్ఞతలు తెలిపారు.

## గోడౌన్ లీకేజీలను పరిశీలించిన మధిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారి నరసింహారావు.



**మధిర అక్టోబర్ 28(సికె న్యూస్)ప్రతినిధి.**
మధిర మధ్యాహ్నం మధిర మార్కెట్ యార్డ్ నందు గత సంవత్సరం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సి సి ఐ) ద్వారా రైతుల దగ్గర ఖరీదు చేసి జిన్నింగ్ చేసి నిల్వ ఉంచిన కాటన్ బేల్స్ ను సంబంధిత స్టాఫ్ తో కలిసి తుఫాను దృష్టిలో ఉంచుకుని గోడౌన్ లీకేజ్ లను పరిశీలించిన మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావులి.

అనంతరం సంబంధిత సెక్రటరీ తో ఏమైనా చిన్న చిన్న లీకేజీలు ఉంటే వెంటనే రిపేర్ చేయాలని తెలిపారు .వీరితోపాటు మార్కెటింగ్ సెక్రటరీ ఆంజనేయులు, సూపర్వైజర్ దినేష్ కుమార్, నిర్మల కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాంపేట--బీదర్ రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలి

| దుమ్ము, ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు --- చిరంజీవి




**అక్టోబర్ (28) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**నిజాంపేట నుంచి బీదర్ వెళ్లే రహదారి పనులను సంబంధిత అధికారులు వెంటనే పూర్తి చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు.

రహదారిని తవ్వి పనులు అసంపూర్తిగా వదిలేయడంతో రోడ్డుపై దుమ్ము, ధూళి విపరీతంగా లేస్తోందని, దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ఈ రహదారిపై ప్రయాణించే ప్రజలు దుమ్ము కారణంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ప్రజల ఇబ్బందులను అధికారులు వెంటనే గుర్తించి, రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు లక్ష్మణ్, సోయల్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి




గ్రామసభలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బస్వాపురం ప్రజాప్రతినిధులు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం బస్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ ప్రభావంతో రైతులు పంటల సాగులో నీటి కొరత, విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామ ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం బస్వాపురం గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహారావు, ఉపసర్పంచ్ చంద్రకాని నరసింహారావు, వార్డు సభ్యులు చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రైతులు ఎదుర్కొంటున్న నీటి కొరత, విద్యుత్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్‌వాడీ టీచర్, గ్రామ దీపిక, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన పెంపొందించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి లిఖిత మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం గ్రామ సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య మాట్లాడుతూ, గ్రామంలో నెలకొనే సమస్యలు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే విధానాలు, రైతులు మరియు గ్రామ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వాసవి సేవాదళ్ రాష్ట్ర కోశాధికారిగా బెజుగం రమేష్

**షాద్‌నగర్‌కు దక్కిన రాష్ట్రస్థాయి బాధ్యత.. ఘనంగా సన్మానం**



**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 28** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవాదళ్ విభాగం రాష్ట్ర కోశాధికారిగా షాద్‌నగర్ పట్టణానికి చెందిన బెజుగం రమేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ బుధవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. 2026--2028 సంవత్సరాలకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా బెజుగం రమేష్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన రమేష్‌ను షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె సురేష్, రాష్ట్ర నాయకుడు దండు శరత్ చంద్రబాబు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల నాయకులు యంసాని శ్రీనివాస్, తాటి రామ్మూర్తి, కట్ట పుల్లయ్య, గుబ్బ చంద్రశేఖర్, నాగిళ్ల ప్రభాకర్, కట్ట ప్రవీణ్, దండు రామ్మోహన్, గార్లపాటి నవీన్, గుబ్బ సురేష్ కుమార్, కల్వ మాణిక్యం, బండారు ఆనంద్, పెనుగొండ అశోక్, రామచంద్రుడు, ఎంబీఏ సురేష్, గందె రాజు, వేముల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు కావాలి

- బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి విజయానికి కృషి చేయాలి
- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- నాగులపల్లిలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం



**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 28:**హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టభద్రుల ఎన్నికల ఇన్‌చార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ పాలన, ప్రస్తుత ప్రభుత్వ పాలనను పోల్చి చూసి, విద్యావంతులు ఆలోచనాత్మకంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విద్య, ఇతర రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం, యువత భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, స్థానిక సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు బిశ్వ రామకృష్ణ, రాధాకృష్ణ, నాయకులు యాదయ్య, పోచయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, నరసింహ, జనార్దన్ గౌడ్, మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, రఘురాం రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, కాటి మల్లేష్ యాదవ్, నాగభూషణం, భరత్, రాజశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్--పరిగి రోడ్డులో కేబుల్ పనులు నిలిపివేత

- ఆదేశాలు జారీ చేసిన షాద్ నగర్ రోడ్ల భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వప్న లత
- నిబంధనలు ఉల్లంఘిస్తే అనుమతులు రద్దు చేస్తాం



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 27:**షాద్‌నగర్--పరిగి ప్రధాన రహదారిపై 220 కేవీ భూగర్భ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను తక్షణమే నిలిపివేయాలని ఈనెల 24వ రోజునే షాద్‌నగర్ రోడ్లు, భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వప్నలత ఆదేశించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్ అండ్ బి శాఖ అధికారుల తీరుపై మీడియా సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆమె ఈ లేఖను మీడియాకు విడుదల చేశారు. లేఖలోని ముఖ్యమైన సారాంశం ఏమిటంటే.. రహదారిలోని 4/200 కిలోమీటరు నుంచి 7/00 కిలోమీటరు వరకు జరుగుతున్న పనుల్లో అనుమతించిన మార్గానికి విరుద్ధంగా తవ్వకాలు చేపడుతున్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు.
ప్రస్తుత రహదారి అంచు నుంచి కేవలం ఒక మీటరు దూరంలోనే కేబుల్ కోసం గుంతలు తవ్వడం వల్ల భవిష్యత్తులో చేపట్టనున్న నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులకు తీవ్ర ఆటంకం కలిగే ప్రమాదం ఉందని అధికారులు స్పష్టం చేశారు. అనుమతుల ప్రకారం రహదారి విస్తరణకు ఎలాంటి అడ్డంకులు కలగకుండా నిర్దేశిత హద్దులకు వెలుపల కేబుల్ ఏర్పాటు చేయాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అన్ని రకాల తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని, కేబుల్ మార్గాన్ని రహదారి మధ్య రేఖ నుంచి కనీసం 10 మీటర్ల దూరానికి మార్చాలని ఆదేశించారు. ఇప్పటికే తవ్వి వదిలేసిన గుంతలను తక్షణమే పూడ్చివేసి, ప్రమాదాలు జరగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తర్వులు అందిన రెండు రోజుల్లోపు సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన కోసం సంబంధిత సంస్థ ప్రతినిధులు తమ కార్యాలయానికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నిబంధనలను పాటించకపోతే రోడ్డు తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయడంతో పాటు, తదుపరి నోటీసులు లేకుండానే చర్యలు తీసుకుంటామని రోడ్లు, భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్చరించారు

# ఏఐ యుగంలోనూ అందని 'సిగ్నల్'



**ఏజెన్సీలో డిజిటల్ చీకట్లు!**

**సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి :**మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలో 5+ సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా దూసుకెళ్తోంది. ప్రతి చిన్న అవసరానికీ డిజిటల్ వేదికలే మూలాధారమవుతున్నాయి. అయితే మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉంది. అక్కడ కనీస సెల్ ఫోన్ సిగ్నల్ కూడా అందక గిరిజనులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు అనునిత్యం తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. సాంకేతిక ఫలాలు అందుబాటులోకి వచ్చాయని సంబరపడాలో...! లేక కనీస కనెక్టివిటీ లేక అల్లాడిపోవాలో...! తెలియక స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎరువుల బుకింగ్‌కు తిప్పలు రైతులకు తప్పని వెతలు**

ప్రస్తుత కాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, విత్తనాలు మరియు ఎరువుల బుకింగ్ ప్రక్రియలన్నీ ఆన్‌లైన్ మయమయ్యాయి. ఈ క్రమంలో గంగారం మండల ఏజెన్సీ రైతులకు నెట్‌వర్క్ రహిత వాతావరణం పెద్ద శాపంగా మారింది.

సమయం, ధనం వృథా

నిత్యం పొలం పనుల్లో నిమగ్నమయ్యే రైతులు, ఒక్క ఓటీపీ (ఌా) లేదా ఆన్‌లైన్ బుకింగ్ కోసం కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించి పక్క గ్రామాలకో, కొండ గుట్టల పైకో వెళ్లాల్సి వస్తోంది.

విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుపై 'నెట్‌వర్క్' దెబ్బ

పోటీ పరీక్షల యుగంలో డిజిటల్ కనెక్టివిటీ లేకపోవడం విద్యార్థులు, ఉద్యోగార్థుల జీవితాలతో ఆడుకుంటోంది.

నోటిఫికేషన్లు, దరఖాస్తుల సమస్య: ప్రభుత్వ ఉద్యోగ ప్రకటనలు, హాల్ టికెట్లు, ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు, పరీక్షల ఫలితాలు వంటి కీలక సమాచారాన్ని సమయానికి తెలుసుకోలేకపోతున్నారు.

అవకాశాలు చేజారే ప్రమాదం:

నెట్‌వర్క్ అంతరాయం కారణంగా ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించే సమయంలో సాంకేతిక లోపాలు తలెత్తి, చివరి క్షణాల్లో అవకాశాలు చేజారిపోతున్నాయని నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.

డిజిటల్ విద్యకు దూరం

ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులు ఆన్‌లైన్ క్లాసులు, స్టడీ మెటీరియల్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి కొండలు, చెట్లెక్కి సిగ్నల్ వెతుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది.

అత్యవసర వేళల్లో ఆపద్బాంధవుడు 108 కీ అందని సిగ్నల్!

సిగ్నల్ కష్టాలు కేవలం సమాచార రంగానికే కాక, ప్రాణాల మీదికి తెచ్చే స్థాయికి చేరుకున్నాయి.

వైద్య సేవల్లో విపరీతమైన జాప్యం: గర్భిణులు, ప్రమాద బాధితులు, తీవ్ర అనారోగ్యానికి గురైన వారికి తక్షణమే 108 అంబులెన్స్ సేవలు అందించాలన్నా ఫోన్ కలవని పరిస్థితి ఉంది.

అధికారుల నిర్లక్ష్యం -- నెరవేరని హామీలు

ఏజెన్సీ ప్రాంతంలో ఏళ్ల తరబడిగా నెలకొన్న ఈ సిగ్నల్ సమస్యపై గిరిజనులు, స్థానిక ప్రజలు పలుమార్లు వినతిపత్రాలు అందించినా ఫలితం లేకుండా పోయింది.

సమస్యల పరిష్కారంలో అలసత్వం : టెలికాం సంస్థలు, సంబంధిత ప్రభుత్వ అధికారులు తాత్కాలిక హామీలతో సరిపెడుతున్నారే తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదని గిరిపుత్రులు ఆరోపిస్తున్నారు.

డిజిటల్ ఇండియా నినాదం ఎక్కడ?:

ఒకవైపు ప్రతి ఒక్కరికీ డిజిటల్ సేవలు అందిస్తున్నామని చెబుతున్న గంగారం ఏజెన్సీ గ్రామాల పట్ల మౌనం వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

**బాధితుల డిమాండ్:**

గంగారం మండలంలోని ఏజెన్సీ గ్రామాల ప్రజల కష్టాలను గుర్తించి, సంబంధిత టెలికాం అధికారులు మరియు ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.

?మారుమూల ప్రాంతాల్లో కొత్త సెల్ టవర్లను నిర్మించాలి.

?ప్రస్తుతం ఉన్న టవర్ల ప్రసార సామర్థ్యాన్ని పెంచాలి.

?రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజల అత్యవసర సేవల నిమిత్తం మౌలిక నెట్‌వర్క్ సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి.

?డిజిటల్ యుగంలో తమను కూడా భాగస్వామ్యులను చేసి, సమాన అవకాశాలు కల్పించాలని గంగారం ఏజెన్సీ ప్రాంత ప్రజలు హృదయవిదారకంగా కోరుతున్నారు.

## గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



- గిరిజన గళం -తండాలో నిద్ర" కరపత్రాలు ఆవిష్కరణ
- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ రవీందర్ నాయక్

**సూర్యాపేట జిల్లా సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం చేపట్టిన 'గిరిజన గళం -తండాలో నిద్ర 'కరపత్రాలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ లో లంబాడీలకు మంత్రి పదవి లేకపోవడం లంబాడీలను అవమానించడమే అని అన్నారు. ఎస్సి, ఎస్టీ బీసీలకు డీమ్డ్ వంటి యూనివర్సిటీలలో రిజర్వేషన్ లను కల్పించాలన్నారు. అన్ని రంగాల్లో గిరిజనులకు కేటాయించిన హక్కులను సాధించడమే కోసమే ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ అవకాశం కల్పించాలన్నారు. అలాగే లంబాడీలు మాట్లాడే గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్దత కల్పించాలన్నారు. రాష్ట్ర నడిబొడ్డులో సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని ఏర్పాటుతో పాటు ట్రైబల్ మ్యూజియం ను ఏర్పాటు చేయాలన్నారు. గిరిజన సాధు సంతువులకు ధూపదీప నైవేద్యంతో పాటు గౌరవ వేతనాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా నాగు నాయక్, కౌన్సిలర్ జ్యోతి లింగా నాయక్, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు తరుణ్ నాయక్, జిల్లా నాయకులు రాజశేఖర్ నాయక్, హరీష్ నాయక్, వెంకన్న నాయక్, మనోజ్ నాయక్, సేవ్యా నాయక్, రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన, చెరుకు శ్రీనివాస్ రెడ్డి,

**గ్రేడ్ వన్ 2441, వందలు**

**గ్రేడ్ టూ 2400,వందలు**

**దళారులకు ధాన్యం ఇవ్వద్దు,**

**సన్నలకు 500,వందలు బోనస్,**



**(సీ కే న్యూస్) చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకేపీ (ఇందిరా క్రాంతి పథం) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దుబ్బాక కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, కొనుగోలు ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు. రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.
రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, దళారుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేసేందుకు ఈ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని, తేమ శాతం ప్రకారం తీసుకురావాలి. తూకంలో, ధరలో ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా నా దృష్టికి తీసుకురండి. రైతులకు అండగా నేను ఎప్పుడూ ఉంటాను. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు. కార్యక్రమంలో: ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాశబోయిన భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్, వెంగళరావు, మహంకాళి దేవాలయ చైర్మన్ సంద్రగు సతీష్, రుక్మాపూర్ సర్పంచ్ నవీన్, పిఎసిఎస్ చైర్మన్లు, ఉప సర్పంచ్ రామస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వార్డు సభ్యులు ఐకేపీ మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, జిల్లా నాయకులు రైతులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చింతకానిలో ఘనంగా భూమి పూజ కార్యక్రమం



**పాల్గొన్న చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు...**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని గ్రామం లో ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయ పునర్నిర్మాణం కొరకు ఈరోజు భూమి పూజ కార్యక్రమం ఈవో కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఎన్నో ఏళ్ల నాటికల ఈరోజు మంత్రివర్యులు భట్టి విక్రమార్క గారితో నెరవేరుతుంది అని నాయకులు ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో పూజారి ఫణిహారం శ్రీనివాసచార్యులు, మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ నాగర్జున, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు సర్పంచుల సంఘం అధ్యక్షురాలు పాయం స్వాతి ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామ పంచాయితి సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షురాలు పాయం స్వాతి ఇటీవలే కిమ్స్ ఆస్పత్రి నందు శస్త్ర చికిత్స పూర్తిఅయి విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఆసుపత్రి నందు పరామర్శించిన ఇల్లందు నియోజక వర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు ఇల్లందు మండలం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మండల రాం మషేష్ దిశా కమిటీ సభ్యురాలు బానోత్ శారద, సర్పంచులు వల్లాల మంగమ్మ, మెచ్చా సాయమ్మ, ధనసరి స్రవంతి, నాయకులు మడుగు సాంబమూర్తి, ఉల్లింగ సతీష్ తదితరులు ఉన్నారు.

## కొత్తగూడానికి కొత్త కోతి



**సికె న్యూస్ అక్టోబర్ 28 మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి** మహబూబాబాద్: కొత్తగూడ మండల పరిసర ప్రాంతాల్లో ఒక కొత్త రకం కోతి సంచరిస్తోంది. సాధారణంగా మన ప్రాంతాల్లో కనిపించే కోతులతో పోలిస్తే.. దీని శారీరక రూపురేఖలు చాలా విభిన్నంగా ఉన్నాయి.
?దీని శరీర రంగు, ముఖ కవళికలు వేరుగా ఉండటంతో పాటు, తోక చాలా పొడవుగా ఉంది.
అయితే, ఈ కొత్త రకం కోతి ఇక్కడికి ఎలా వచ్చిందనే దానిపై స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇది సమీప అటవీ ప్రాంతం నుంచి వచ్చిందా....? లేక ఎవరైనా కావాలని వేరే ప్రాంతాల నుంచి వాహనంలో తీసుకొచ్చి ఇక్కడ వదిలేశారా....? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అపరిచిత వ్యక్తులు వాహనంలో ఈ కోతిని తీసుకొచ్చి కొత్తగూడ పరిసరాల్లో వదిలివెళ్లారని స్థానికులు బలంగా అనుమానిస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయండి

- **మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్**



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని గరిడేపల్లి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ ఒక ప్రకటనలో కోరారు ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రేపు హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న లక్ష్మీ నరసింహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ కంచర్ల కృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గ యువ నాయకుడు పిల్లుట్ల రఘు విచ్చేయుచున్నారు కాబట్టి ఈ కార్యక్రమానికి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు ముఖ్య నాయకులు ఎమ్మెల్సీ పట్టు బద్రుల ఓటర్లు ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారుద

# శృతి వనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** గద్వాల పట్టణంలోని శృతి వనాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ పరిశీలించారు.
ఈ సందర్భంగా పార్కులోని పిల్లల ఆట వస్తువులు, పరిసరాల పరిశుభ్రత, మొక్కల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.అలాగే పట్టణంలోని రహదారుల వెంట ఉన్న మొక్కలు, చెట్ల కొమ్మల తొలగింపు పనులను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కులకు వచ్చే ప్రజలకు, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు, పార్కుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు, ఆహ్లాదకరమైన పచ్చదనం అందించేందుకు మున్సిపాలిటీ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంట భాస్కర్ మరియు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## మంజీర నదిలో తల్లి, ఇద్దరు చిన్నారుల మృతదేహాలు

**ఏడుపాయల వద్ద విషాద ఘటన.. బంధువుల రోదనలు**





**సికె న్యూస్ మెదక్ జిల్లా కొల్చారం, అక్టోబర్ 28 :**మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ శివారులోని ఏడుపాయల మొదటి బ్రిడ్జి సమీప మంజీరా నదిలో మంగళవారం గల్లంతైన తల్లి, ఇద్దరు చిన్నారుల మృతదేహాలను బుధవారం కొల్చారం పోలీసులు వెలికితీశారు. తల్లి, పిల్లలు విగతజీవులుగా కనిపించడంతో బంధువుల రోదనలు మిన్నంటాయి. అభం శుభం తెలియని ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడటం స్థానికులను కలచివేసింది.
ఆర్థిక ఇబ్బందులతో అఘాయిత్యం:బంధువుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన గంగోల్ల సరిత (27)కు వైష్ణవి (7), సాన్విక (6) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులు, పిల్లలను తనకు దూరంగా ఉంచాల్సి వస్తున్న పరిస్థితులతో ఆమె మనస్తాపానికి గురైనట్లు బంధువులు తెలిపారు.
కేసు నమోదు.. దర్యాప్తు:సమాచారం అందుకున్న కొల్చారం పోలీసులు మృతదేహాలను వెలికితీసి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం కదిలిన ఇన్ముల్ నర్వ గ్రామ ప్రజలు..

**డంపింగ్ యార్డు రద్దు చేసే వరకు జేఏసి తో కలిసి నడుస్తాం.**

**ఇన్ముల్ నర్వ సర్పంచ్ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్లు మిట్టు నాయక్, యాదగిరి..**




**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 27** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల్ పరిధిలోని సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీవో 641 రద్దుకోసం జేఏసి ఆధ్వర్యంలో 25 రోజులుగా జరుగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలకు ఇన్ముల్ నర్వ గ్రామ సర్పంచ్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తరలి వచ్చి నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్ముల్ నర్వ గ్రామ సర్పంచ్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ... సిద్దాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం సమరశీల పోరాటాలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని, జీవో రద్దుఅయ్యేవరకు ఉద్యమానికి మద్దతు గా ఉంటామని తెలిపారు. జేఏసి నాయకుల అడుగు జాడల్లో వాళ్ళు ఇచ్చే కార్యాచరణను చిత్త శుద్ధితో అమలు చేయాలని కోరారు. ప్రజలందరూ కుల మతాలు , పార్టీలకి అతీతంగా జీవో రద్దు కొరకు ఐక్యంగా పోరాడాలి అని కోరారు. ఇన్ముల్ నర్వ మాజీ సర్పంచ్ మిట్టూ నాయక్ మాట్లాడుతూ.... ప్రభుత్వం ఇక్కడి అధికారం పార్టీ నాయకులు ఉద్యమాన్ని చీల్చాలని ఎన్ని ప్రయత్నాలు జిమ్మిక్కులు చేసినా ఉద్యమం మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ముందు అధికార పార్టీ నాయకులు ఈ ఉద్యమంలో పూర్తిగా ఎందుకు పాల్గొన లేక పోతున్నారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎట్టి పరిస్థితులలో ఈ డంపింగ్ యార్డును రానివ్వబోమని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజా పోరాటం ఉవ్వెత్తున సాగుతుందని తెలిపారు. జేఏసి తో కలిసి ముందుకు సాగుతామని చెప్పారు.ఇన్ముల్నర్వ మాజీ సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ... డంపింగ్ యార్డు రద్దుకొరకు నిర్విరామంగా పోరాటం చేస్తున్న జేఏసి నాయకులకు ఉద్యమాభివందనాలు తెలిపారు. ఈ పోరాటం విజయవంతం కావాలని, అవసరమైతే మిలిటెంట్ పోరాటాలు చేయాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో డంపింగ్ యార్డు ను రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని, ఇది చావు బతుకుల పోరాటం అని మన జీవించే హక్కును హరించే ఈ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (ఎస్డివిపి జేఏసి) చైర్మన్ రాంబల్ నాయక్, కో చైర్మన్ లు శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, కో కన్వీనర్ మహేష్, సిద్దాపూర్ గ్రామ జేఏసి అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీధరా చారి, నాయకులు నరేందర్ రెడ్డి, మహేష్ , మరియు ఇన్ముల్ నర్వ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలను పక్కదారి పట్టిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి,

- **జీవక కంపెనీ కాలుష్యంపై ధర్నా చేసిన ఎమ్మెల్యే మౌనం ఎందుకు, ఎలా?**
- **ఎంపీ గా ఉన్నప్పుడు ఏమి చేసినావు,**
- **దుబ్బాక ఎమ్మెల్యే పై, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఫైర్**



**(సీ కే న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని గల జీవిక కంపెనీ పై ఎమ్మెల్యే మాట్లాడడం సిగ్గుచేటు జీవక ఇండస్ట్రీస్ కాలుష్యంపై స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ గా ఉన్నప్పుడే పట్టించుకోలేదు అని దుబ్బాక కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.
వారు మాట్లాడుతూ చేగుంటలోని జీవక ఇండస్ట్రీస్ నుంచి వస్తున్న విషపూరిత వాయువులు, రసాయన వ్యర్థాలతో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నా, అపుడు ఎంపీ గా ఉండీ చేయలేదు ఇపుడు ఎమ్మెల్యేగా కూడా ఉండీ కంపెనీ పై మమకారం ప్రేమ చూపడం సిగ్గు చేటు, ప్రజల సమస్యలు తెలుసుకోలేదని ఆయన ఆరోపించారు.
ప్రజలకు అండగా ఉండాల్సిన ఎమ్మెల్యే, కాలుష్య కంపెనీకి అండగా ఉంటున్నారని విమర్శించారు. తాను పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు, కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు కాశబోయిన భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, మహంకాళి దేవాలయ చైర్మన్ సంద్రగు సతీష్, డైరెక్టర్ ముజామిల్, నర్సింలు, ఆంజనేయులు, బాల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ పరమేష్, సర్పంచ్ సాయి,యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, సీనియర్ నాయకులు ఆగం, యువ నాయకుడు సంద్రగు శ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# వాజేడు లో ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ సమావేశం...



- **రాష్ట్ర ప్రభుత్వం వేతన సవరణ సంఘం సవరణలు వెంటనే అమలు చేయాలి**
- **కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి**
- **పిఆర్టియు అధ్యక్షులు కొయ్యడ సురేందర్**

**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి : షేక్ రహీమ్ :**వాజేడు మండల కేంద్రంలో పి ఆర్ టి యు తెలంగాణ కార్యవర్గ సమావేశం వాజేడు మండల కేంద్రంలో అధ్యక్షుడు కరుటూరి సతీష్ కుమార్ అధ్యక్షతన ఈరోజు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా పిఆర్టియు అధ్యక్షులు కొయ్యడ సురేందర్ మరియు ప్రధాన కార్యదర్శి పోరిక రామన్న నాయక్ పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ
రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,
ఉద్యోగుల ఆరోగ్య పథకం ద్వారా సక్రమమైన వైద్యం అందించేటట్లు అమలు చేయాలని,
డీఎస్సీ-2024 ఉపాధ్యాయులకు ప్రొబేషన్ డిక్లరేషన్ మరియు సర్వీస్ క్రమబద్ధీకరణ త్వరితగతిన జరిగే విధంగా డి డి వో లు చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది.ఈ సమావేశంలో వాంకుడోత్ భావు సింగ్ గారిని పిఆర్టియు తెలంగాణ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడిగా మరియు వాజేడు మండల పిఆర్టియు తెలంగాణ మహిళా అధ్యక్షురాలిగా కే గీతాంజలి ని ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. వారికి శుభాకాంక్షలు తెలియజేసి మండలంలోని ఉపాధ్యాయులు అందర్నీ ఐక్యం చేసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు కొయ్యాడ సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోరిక రామన్న నాయక్, వాజేడు మండల అధ్యక్షుడు కరుటూరి సతీష్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజు, నూనావత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్'పై భారీ ర్యాలీ.....

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల అక్టోబర్ 28, 2026:** మాదకద్రవ్యాల నిర్మూలన, యువతను వ్యసనాల బారి నుంచి కాపాడటమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు, భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ జూనియర్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, కళాశాలల సిబ్బంది సహకారంతో 'నషా ముక్త్ భారత్' నినాదంతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అయ్యపు రెడ్డి , తెలంగాణ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు రమేష్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. గద్వాల పట్టణంలోని కృష్ణవేణి చౌరస్తా వద్ద జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులు బాల్యం నుంచే మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. యువత వ్యసనాలకు బానిస కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.
కృష్ణవేణి చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, రాజీవ్ మార్గ్ గుండా కొనసాగి పాత బస్టాండ్ సమీపంలోని కూడలి వద్ద ముగిసింది.అనంతరం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద , జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయరాజు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు బాల్యం నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.అనంతరం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ అయ్యపు రెడ్డి విద్యార్థినీ విద్యార్థులతో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ తహేర్ గారు,ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ కృష్ణయ్య గారు రెడ్ క్రాస్ కార్యనిర్వాహక సభ్యులు,తైక్వాండో కరాటే మాస్టర్ శ్రీహరి గారు,మహేష్ నాయుడు,నరసింహయ్య శెట్టి, రాజశేఖర్, శ్రీ కృష్ణ, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# షాద్‌నగర్‌లో బైక్‌పై వెళ్తూ అకస్మాత్తుగా కిందపడిపోయిన వ్యక్తి: ఫిట్స్ రావడమే కారణం




**(సీ కే న్యూస్) షాద్ నగర్ :అక్టోబర్ 28** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ పరిధిలో బుధవారం ఒక ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో బండి అదుపుతప్పి కిందపడిపోయాడు.
?ఆలయం సమీపంలోనే ఈ ఘటన జరగడంతో అటుగా వెళ్తున్న స్థానికులు, భక్తులు వెంటనే గమనించి అక్కడికి చేరుకున్నారు. కిందపడిపోయిన వ్యక్తిని రక్షించేందుకు ప్రయత్నించారు. కాగా, ప్రమాదానికి గురైన వ్యక్తి వివరాలు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

## క్షతగాత్రులను పరామర్శించి పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని తిమ్మినేనిపాలెం లో సోమవారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీలను పరామర్శించి బాధితుల ఆరోగ్య స్థితి తెలుసుకొని వారికి సానుభూతి తెలియజేయడం జరిగింది వెంటనే ప్రభుత్వం స్పందించి వారికి ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వార్డ్ నెంబర్ షేక్ మీరా సాహెబ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య బిఆర్ఎస్ నాయకులు దేశ బోయిన సురేష్ బెల్లంకొండ పృథ్వి తదితరులు పాల్గొనడం జరిగింది

# ఆర్నబ్ తుఫాన్ నష్టం పై సమగ్ర సర్వే.. ప్రతి రైతుకూ న్యాయం జరగాలి.

- పంట నష్టం పై నిర్లక్ష్యం వద్దు.. క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే చేపట్టండి.
- గ్రామాలవారీగా, పంటలవారీగా నష్టం అంచనాలు సిద్ధం చేయాలి.
- క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో నేరుగా మాట్లాడాలి.
- వాస్తవ నష్టాల వివరాలతో సమగ్ర నివేదికలు అందించాలి.
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం.



**కోటబొమ్మాళి, సికే న్యూస్ అక్టోబర్ 28:** అర్నబ్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, వాస్తవ వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు, అధికారులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఫోన్ లో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి, తుఫాన్ ప్రభావం, పంటల పరిస్థితి, రైతులకు అందించాల్సిన సహాయక చర్యల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో పంట నష్టాన్ని సాధ్యమైనంత మేరకు తగ్గించడంతో పాటు, నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రైతులకు అవసర మైన సూచనలు, సలహాలు అందించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి వ్యవసాయ సిబ్బంది నుంచి మండల, జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. గ్రామాల్లో రైతులను నేరుగా కలిసి మాట్లాడి, తుఫాన్ కారణంగా ఏయే పంటలకు ఎంతమేర నష్టం వాటిల్లిందో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వరి సహా ఇతర వ్యవసాయ పంటలు, ఉద్యానవన పంటల పరిస్థితిని సమగ్రంగా అంచనా వేయాలని స్పష్టం చేశారు. పంటలవారీగా, గ్రామాలవారీగా, రైతులవారీగా నష్టం వివరాలను సేకరించి, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించే నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రాథమిక నష్టం అంచనాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందించడంతో పాటు, సమగ్ర నివేదికలను నిర్ణీత సమయంలో సమర్పించాలని ఆదేశించారు. పంట నష్టానికి సంబంధించిన వివరాల సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

పంటల పునరుద్ధరణ పై ప్రత్యేక దృష్టి: తుఫాన్ ప్రభావంతో పొలాల్లో నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి, పంటలకు మరింత నష్టం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించిన వెంటనే క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి, పంటల సంరక్షణకు అవసర మైన సాంకేతిక సూచనలు అందించాలన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలు, కోత కోసిన అనంతరం పొలాల్లో లేదా కల్లాల్లో ఉన్న ధాన్యం తడవకుండా రైతులకు తగిన జాగ్రత్తలు వివరించాలని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టం అంచనాలు, పంటల సంరక్షణ చర్యలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రతి రైతుకు అండగా నిలవాలి: తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించాలని, అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల మేరకు సహాయం అందించేందుకు అవసర మైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పంట నష్టం అంచనాల ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన సహాయక చర్యలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.

# అనకాపల్లిలో వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశంలో వరుదు కళ్యాణి.



వార్డుల అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలి వరుదు కళ్యాణి.



**అనకాపల్లి, సికే న్యూస్ అక్టోబర్ 28:** జీవీఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి నియోజకవర్గంలో 107, 108, 109, 110, 111, 112 వార్డులకు సంబంధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) ఆత్మీయ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశాలు జరిగాయి. అనకాపల్లి లోని వివేకానంద ఫంక్షన్ హాల్‌లో 110, 111, 112 వార్డులకు సంబంధించిన సమావేశం నిర్వహించగా, జిల్లా పార్టీ కార్యాలయంలో 107, 108, 109 వార్డులకు సంబంధించిన సమావేశం జరిగింది. ఈ సమావేశాలకు జీవీఎంసీ వైఎస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు పూర్తి మద్దతు అందించి, వారి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రతి వార్డులో ప్రజలతో మమేకమై పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు: 107వ వార్డు పన్నీరు వెంకటలక్ష్మి, 108వ వార్డు బొడ్డేడ సరోజిని, 109వ వార్డు కర్రీ లలిత, 110వ వార్డు ఉగ్గిన జోష్న పద్మజ, 111 వ వార్డు నదియా, 112 వ వార్డు జాజుల ప్రసన్నలక్ష్మి ఆరు వార్డుల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా పనిచేయాలని, ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ప్రజల మద్దతు లభించేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, మాజీ ఎంపీ డాక్టర్ వి. సత్యవతి, పార్టీ నాయకులు జానకి రామ్, శోభ హైమావతి, సతీష్ వర్మ, రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్నబ్ తుఫాన్ పై అప్రమత్తంగా ఉండాలి.

- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు.
- నియోజకవర్గం లోని నాలుగు మండలాల అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్.
- తాగునీరు, వైద్యం, విద్యుత్ పునరుద్ధరణ పై ప్రత్యేక దృష్టి సారించాలి.
- పంట కాలువలకు గండ్లు పడితే తక్షణమే మరమ్మతులు చేపట్టాలి.
- తుఫాన్ తగ్గుముఖం పట్టిన వెంటనే పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలి.



**కోటబొమ్మాళి, సికే న్యూస్ అక్టోబరు 28:** అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. టెక్కలి నియోజకవర్గ పరిధి లోని నాలుగు మండలాలకు చెందిన ఎంపీడీవోలు, తహసీల్దార్లు, డిప్యూటీ ఎంపీడీవోలతో బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి తుఫాన్ ప్రభావం, ముందస్తు చర్యల పై సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

తీర ప్రాంత ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం. తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే సముద్ర తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి సూచించారు. వాతావరణ పరిస్థితులు, అధికారుల సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. ఇందుకోసం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించు కోవాలని తెలిపారు. ప్రజలు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. పంట కాలువలకు గండ్లు పడితే తక్షణమే మరమ్మతులు. భారీ వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పంట కాలువలకు గండ్లు పడినా, నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడినా వెంటనే స్పందించి మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ భూములకు, పంటలకు నష్టం వాటిల్లకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు. తుఫాన్ ప్రభావంతో ఏ గ్రామం లోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అవసర మైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. వైద్య, ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవసరమైన సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తుఫాన్ తగ్గగానే పారిశుద్ధ్య పనులు. తుఫాన్ ప్రభావం తగ్గుముఖం పట్టిన వెంటనే గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయాలని మంత్రి సూచించారు. రహదారులు, వీధుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసర మైన వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు తక్షణ చర్యలు. బలమైన గాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగినా, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినా సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని మంత్రి సూచించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని తెలిపారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తొలగిపోయే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ సమన్వయంతో పనిచేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

## బొమ్మనపల్లి లో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పరిశుద్ధ్య పై అవగాహన సదస్సు




**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీమ్ :**ములుగు జిల్లా, వాజేడు మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "మన ఇంటికి – మన బాత్రూమ్" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రహీమ్ మాట్లాడుతూ.... "ప్రతి ఇంటికి మరుగుదొడ్డి – ఆరోగ్యకరమైన కుటుంబానికి తొలి అడుగు" అని పిలుపునిచ్చారు. మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం ప్రతి కుటుంబ సభ్యుడి బాధ్యత అని, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా ప్రతి ఇంటిలో సురక్షితమైన మరుగుదొడ్డిని నిర్మించుకొని, దానిని క్రమం తప్పకుండా ఉపయోగించడం ద్వారా మన గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా మార్చుకోవచ్చని తెలిపారు. మరుగుదొడ్డి వినియోగం వల్ల వ్యాధుల వ్యాప్తిని తగ్గించడంతో పాటు, మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల భద్రత, ఆత్మగౌరవాన్ని కాపాడవచ్చని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమానికి ఉప సర్పంచ్ వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేశ్వరరావు, భాస్కర్, రమాదేవి, దీప, ప్రసాద్, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ గ్రామంలో ఘనంగా పొంగిలేటి జన్మదిన వేడుకలు.



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం గాంధీనగర్ గ్రామంలో ఘనంగా పొంగిలేటి జన్మదిన వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి (శ్రీనివాస్ రెడ్డి) జన్మదిన కార్యక్రమం గాంధీనగర్ గ్రామంలో కేక్ కటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామం నాయకులు కాంగ్రెస్ పార్టీ బూరుగడ్డ లక్ష్మీనారాయణ, బూరుగడ్డ త్రివేందర్, నాలుగో వార్డ్ నెంబర్ షేక్. నాగుల్ మీరా, డాక్టర్ మదర్ సాహెబ్,తోట గోపీనాథ్,బూరుగడ్డ ఉపేందర్,సలేంద్ర ఉపేందర్, కె.రాకేష్, అనిల్, గోపి, వీరబాబు, సింగర్ వీరభద్రం, నరేందర్ రెడ్డి, తోట వెంకి, భాస్కర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలియజేస్తున్నారు .ి

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు.







**విశాఖపట్నం, సికే న్యూస్ అక్టోబర్ 28:** విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ పరిధిలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన చెట్లను వెంటనే తొలగించి ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ, ఎన్‌డీఆర్ఎఫ్ సంబంధిత అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని, అవసర మైన మరమ్మతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సహాయక చర్యలు వేగంగా జరిగేలా అధికారులతో సమన్వయం చేస్తూ, స్వయంగా దగ్గరుండి పనులను పర్యవేక్షించారు.

సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందికి ఎమ్మెల్యే భోజన ఏర్పాట్లు చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందికి అవసర మైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

నియోజకవర్గ ప్రజలు తుఫాన్ కారణంగా ఏవైనా సమస్యలు ఎదుర్కొన్నా, వెంటనే ఎమ్మెల్యే కార్యాలయానికి తెలియజేయాలని, ప్రజలకు అవసర మైన సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తో పాటు శంకర్ రావు, రాంబాబు, శ్రీనివాస్, ధనరాజు పాల్గొన్నారు.

